


3 లో..

కృష్ణార్జునులగా కేటీఆర్ హరీష్ రావు

జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

నల్లగొండ

సూర్యాపేట - యాదాద్రి భువనగిరి

శనివారం 22 నవంబర్ 2025 పేజీలు : 14


## చెంచు వారి సమస్యలపై జిల్లా

# కలెక్టర్ ప్రత్యేక దృష్టి

స్థానిక ఎమ్మెల్యేతో చెంచు తండాలో పర్యటన

ఉదయం 8గంటలకే జిల్లా అధికార యంత్రాంగంతో సహా నెల్లికల్ చెంచు వాని తండా సందర్శన.

తాగునీరు,వైద్యం,విద్యపై,ఆధార్,రేషన్ కార్డులపై ఆరా

సమస్యల పరిష్కారానికి అధికారులకు ఆదేశాలు జారీ చేసిన జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి.



2 లో..



చెంచు వారి సమస్యల పరిష్కరించేందుకు స్థానిక ఎమ్మెల్యేతో చెంచు తండాలో శుక్రవారం జిల్లా కలెక్టర్ పర్యటించరు, ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి సీరియస్ గా ప్రజాలవద్దనుండి ఫిర్యాదులు స్వీకరిస్తున్నారు.

## బ్లాక్ స్పాట్స్ ను తగ్గించి ప్రమాదాల

# నివారణకు చర్యలు

– జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్

అద్దంకి –నార్కట్ పల్లి రహదారిపై అధికారులతో కలిసి పరిశీలన

విలేజ్ రోడ్ సేఫ్టీ కమిటీలతో చర్చించి, తగు ఏర్పాట్లు



3 లో..

## ఇతర రాష్ట్రాల ధాన్యం రాకుండా అప్రమత్తంగా ఉండాలి

-ఎస్పీ శరత్ చంద్ర పవార్

వాడపల్లి సరిహద్దు చెక్ పోస్ట్ ఆకస్మిక తనిఖీ

దామరచర్ల, నవంబర్ 21,( ప్రజాజ్యోతి ): ఇతర రాష్ట్రాల నుంచి ధాన్యం జిల్లాలోకి రాకుండా నిరంతరం అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ సిబ్బందిని ఆదేశించారు. రాష్ట్ర సరిహద్దులోని వాడపల్లి వద్ద ఏర్పాటుచేసిన ఇంటిగ్రేటెడ్ చెక్ పోస్ట్ ను శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇతర రాష్ట్రాల నుండి ధాన్యం రాకుండా వాడపల్లి, నాగార్జునసాగర్ వద్ద ఇంటిగ్రేట్ చెక్ పోస్ట్ లు ఏర్పాటు చేసి కట్టుదిట్టమైన బందోబస్తు నిర్వహిస్తున్నామన్నారు. ఇప్పటికే ఇతర రాష్ట్రాల నుండి ధాన్యం లారీలు రాగా వాటిని నిలిపివేసి,తిప్పి పంపి వేసినట్లు తెలిపారు. ఎట్టి పరిస్థితుల్లో ఇతర రాష్ట్రాల నుండి ధాన్యం రాకుండా సిబ్బంది నిరంతరం అప్రమత్తంగా విధులు నిర్వహించాలని ఆదేశించారు. ఆయన వెంట మిర్యాలగూడ డిఎస్పి కే రాజశేఖర్ రాజు,రూరల్ సీఐ పి ఎన్ డి ప్రసాద్, ఎస్సై శ్రీకాంత్ రెడ్డి, తదితరులు ఉన్నారు.





## ఎన్టీఆర్ ఆశయాలు సాధించాలి

వార్త 3లో

## ఉర్సు ఉత్సవాల్లో పాల్గొన్న మాజీ ప్రభుత్వ విప్

ఆలేరు నవంబర్ 21 (ప్రజాజ్యోతి)

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణంలో బీజాని మధు ఆధ్వర్యంలో నిర్వహించిన హస్తాన అజారత్ సయ్యద్ బాధియోధిన్ పీర్ జిందాష మదర్ సాహెబ్ ఉర్సు ఉత్సవాల్లో శుక్రవారం మాజీ ప్రభుత్వ విప్ మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు పుట్ట మల్లేష్, మాజీ జెడ్పిటిసి పరమేశ్వర్, సుధీర్ , శివమల్లు తదితరులు పాల్గొన్నారు



## శ్రీ లక్ష్మీ నరసింహా స్వామి ఆలయంలో అమ్మవారికి ఉంజల్ సేవ..

3లో



# చెంచు వారి సమస్యలపై జిల్లా కలెక్టర్ ప్రత్యేక దృష్టి

## స్థానిక ఎమ్మెల్యేతో చెంచు తండాలో పర్యటన

## ఉదయం 8గంటలకే జిల్లా అధికార యంత్రాంగం తో సహా నెల్లికల్ చెంచు వాని తండా సందర్శన.

## తాగునీరు,వైద్యం,విద్యపై,ఆధార్, రేషన్ కార్డులపై ఆరా సమస్యల పరిష్కారానికి అధికారులకు ఆదేశాలు జారీ చేసిన జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి.

**నల్గొండ :నాగార్జునసాగర్ నవంబర్ 21 (ప్రజా జ్యోతి)**

చెంచు వారి సమస్యల పరిష్కరించేందుకు స్థానిక ఎమ్మెల్యేతో చెంచు తండాలో శుక్రవారం జిల్లా కలెక్టర్ పర్యటించరు, ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి సీరియస్ గా ప్రజాలవద్దనుండి ఫిర్యాదులు స్వీకరిస్తున్నారు.ఇంతలో నల్గొండ జిల్లా,తిరుమలగిరి సాగర్ మండలం,నెల్లికల్ చెంచు వాని తండా కు చెందిన ఆదెమ్మ,ఒక పిటీషన్ ను జిల్లా కలెక్టర్ కు సమర్పించింది. అందులో ప్రధానంగా తమ తండాలో ఆధార్ కార్డులు,వివిధ ధ్రువపత్రాలు లేనందున తమ తాండవాసుల ఒదరూ ప్రభుత్వ పథకాలు,అందుక ోలేకపోతునం,మారుమూల గిరిజన ప్రాంతంలో ఉండే తమకు ప్రభుత్వ లబ్ధి అందటం లేదని ఉంది.ఈ విషయాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్ ఒక చెంచు మహిళ సుదూర ప్రాంతం నుండి నల్గొండకు వచ్చి సమస్యలను చెప్పడంపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించి నేరుగా నెల్లికల్ చెంచు వాని తండాకే వెళ్లి చెంచు తండావాసుల సమస్యలు పరిష్కరించాలని నిర్ణయించారు.వెంటనే నాగార్జున సాగర్ శాసనసభ్యులు కుందూరు జయవీర్ రెడ్డితో మాట్లాడి చెంచులు సమస్యల పరిష్కారానికి నెల్లికల్ చెంచు వాని తాండకి వెల్దామని అందుకు సమయం కేటాయించాలని కోరారు.అందుకు ఎమ్మెల్యే జయవీర్ రెడ్డి అంగీకరించడంతో శుక్రవారం ఉదయం 8 గంటలకే జిల్లా కలెక్టర్,జిల్లా అధికారులతో సహా శాసనసభ్యులు కుందూరు జయ వీర్ రెడ్డితో కలిసి నెల్లికల్ చెంచుతాండకి చేరుకున్నారు.ఉదయాన్నే తమ తండా కు వచ్చిన జిల్లా కలెక్టర్,ఎమ్మెల్యే లను చూసి చెంచు ప్రజలు సంతోషం తో స్వాగతం పాలికారు.చెంచు వాని తాండ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు,వాటి పరిష్కారానికి జిల్లా కలెక్టర్ సావధానంగా విన్నారు.అంతేకాక సమస్యల పరిష్కారానికి సైతం మార్గాలు సూచించారు.తమ తండాలో కొంతమందికి ఆధార్ కార్డులు లేవని,ఆధార్ కార్డులు ఉన్నవారికి అప్డేషన్ లేనందున తాము ఎలాంటి పథకాలకి అర్హులం కాకుండా పోయమ్,తాగునీటి బోరు మరమ్మతు చేయించాలని,పిల్లలు ఎక్కువగా ఉన్న వారికి ప్రభుత్వం ఇస్తున్న 6 కేజీల బియ్యం సరిపోవడం లేదని అంత్యోదయ అన్న యోజన కింద 32 కిలోల బియ్యం ఇవ్వాలని,కొంతమందికి రేషన్ కార్డులు లేవని,పెండింగ్లో ఉన్నాయని, కొందరికి ఉపాధి హామీ జాబ్ కార్డులు లేవని, తమ చెంచుల నుండే ఆశ,అంగన్వాడి, ఏఎన్ఎం లాంటి వారిని నియమించాలని, ఎలాంటి నెట్ వర్క్ లేనందున అత్యవసర సమయాలలో సమాచారం చేరవేయడం కష్టంగా ఉందని జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు,ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ వివిధ శాఖల అధికారులతో వారి శాఖల ద్వారా అమలు చేసే పథకాల గురించి ముందుగా చెంచులకు వివరించే ఏర్పాటు చేశారు.డిఆర్డిఓ శేఖర్ రెడ్డి, గృహనిర్మాణ శాఖ పిడి రాజ్ కుమార్,జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ పుట్ల శ్రీనివాస్,జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి డాక్టర్ రమేష్,పంచాయతీరాజ్,అటవీ శాఖల ద్వారా చెంచుల కోసం



అమలు చేసే పథకాలను కులంకషంగా చెంచులకు వివరించారు.అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సరైన ధ్రువపత్రాలు లేకుంటే ముఖ్యంగా ఆధార్,అప్డేషన్,కులము, పుట్టిన తేదీ ధ్రువపత్రాల వంటివి లేని కారణంగా నెల్లికల్ చెంచు వాని తాండ చెంచులు ప్రభుత్వ పథకాలను అందుకోలేక పోతున్నారని తాండకు చెందిన ఆదెమ్మ ప్రజావాణిలో తన దృష్టికి తీసుకొచ్చిందని, సమస్యల పరిష్కారానికి చెంచులు నల్గొండకు వచ్చి ఇబ్బందులు ఎదుర్కో కూడదన్న ఉద్దేశంతో జిల్లా అధికారు లందరిని తీసుకొని తానే శాసన సభ్యులతో సహా చెంచు తాండకు వచ్చినట్లు కలెక్టర్ తెలిపారు.అన్ని దృవపత్రాలు ప్రతి ఒక్కరు కలిగి ఉండాలని,అందులో ఆధార్ ముఖ్యమని,ప్రతి పథకానికి ఆధార్ అనుసంధానం అవసరం ఉంటుందని, ముఖ్యంగా పెన్షన్లు పొందేవారు మూడు నెలలకు మించి పెన్షన్ తీసుకోకుండా ఉండకూడదని,అలాగే భూమి సాగు చేసుకుంటున్న వారు భూమిని వదిలేసి వెళ్లకుండా నిరంతరం సాగు చేసుకుంటూ ఉండాలి కొత్తగా అటవీ భూముల సాగు చేయొద్దని,ప్రభుత్వం అన్ని రకాల పథకాలను అమలు చేస్తుందని, చెంచులు ప్రభుత్వం అమలు చేసే వివిధ పథకాలను సద్విని చేసుకోవాలని చెంచుతాండలో ఉన్న ఖాళీలన్నింటిని భర్తీ చేస్తాం,ఉపాధి హామీ కింద జాబ్ కార్డులు ఇవ్వడంతో పాటు,ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి పెన్షన్లు లేనివారు పెన్షన్లకు దరఖాస్తు చేసుకోవాలి,ఆడ శిశువుల విక్రయాలు,బాల్య వివాహాల వంటి దూరాచారాలకు దూరంగా ఉండాలి ఆరోగ్య సేవలకు ప్రైవేటు ఆసుపత్రికి వెళ్ళవద్దని, ప్రభుత్వాసుపత్రిలోనే వైద్యం చేయించుకోవాలనరు రోగం ముదిరాక ప్రభుత్వ ఆసుపత్రులకు రాకుండా ముందే రావాలని,తిరుమలగిరి సాగర్ లోనే డాక్టర్,గ్రామంలోనే ఆశ,అంగన్ వాడి ఉంటారని వారి సేవలను ఉపయోగించు కోవాలని చెప్పారు.తాండవాసుల కోరినట్లుగా తక్షణమే కమ్యూనికేషన్ కోసం ఎయిర్టెల్,లేదా బిఎస్ఎన్ఎల్ నెట్వర్క్ సేవలను ఏర్పాటు చేస్తామని,తండాలో గ్రామపంచాయతీ భవనం,అంగన్వాడి కేంద్రం ఇతర ప్రభుత్వ సంస్థలకు సంబంధించి భవనాల నిర్మాణానికి చర్యలు తీసుకుంటామనరు తాండవవాసులందరికీ శాశ్వత ఆధార్ కార్డులు ఇవ్వడమే కాకుండా,ఇదివరకే ఉన్న కార్డులలో తప్పులు ఉంటే సరి చేస్తామని తెలిపారు. నాగార్జున సాగర్ శాసనసభ్యులు కుందూరు జయవీర్ రెడ్డి మాట్లాడుతూ నెల్లికల్ చెంచు తండా ప్రజల సమస్యల పరిష్కారానికి చిత్తశుద్ధితో పరిష్కరించేందుకు అధికారులు చెంచు తాండకే రావడం సంతోషమని, చెంచులకు సంబంధించిన అన్ని సమస్యలను పరిష్కరించాలని కోరారు. తాగునీటి బోర్ మోటర్ మరమ్మతులు చేస్తాం అలాగే ఇతర సమస్యలన్నింటిని పరిష్కరించడంపై దృష్టి సారించాలన్నారు, మిర్యాలగూడ సబ్ కలెక్టర్,స్థానిక సంస్థల ఇన్చార్జ్ అదనపు కలెక్టర్ నారాయణ అమిత్ మాట్లాడుతూ నెల్లికల్ చెంచు తండా ప్రజల సమస్యలను తీర్చేందుకు ప్రత్యేకించి ఆధార్,మీ-సేవ అప్డేషన్స్,ఆధార్ కార్డు లేని వారికి ఆధార్ ఇవ్వడం వంటి సమస్యల పరిష్కారానికి అధికారులందరితో తాండకు రావడం జరిగిందని తెలిపారు.ఈ సందర్భంగా తండాలో 72 మంది ఆధార్ అప్డేషన్ చేయగా,21మందికి కొత్త ఆధార్ కార్డులను ఇస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్,శాసనసభ్యులు ఆధార్,మీసేవ,ఇతర సేవలకు సంబంధించి న శిబిరాన్ని ప్రారంభించారు ఈ కార్యక్రమం లో డివిజన్ స్థాయి అధికారులు, మండలాధికారులు,ప్రజా ప్రతినిధి తదితరులు పాల్గొన్నారు.



# కృష్ణార్జునుల గా కేటీఆర్ హరీష్ రావు

**ప్రాంతీయ పార్టీలను బొంద పెట్టాలని చూస్తున్నాయి.**

**యువ నాయకులను ఎదుగాకుండా చూస్తున్న ప్రభుత్వం.**

**మాజీ ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే గొంగిడి సునీత.**

**ఆలేరు నవంబర్ 21( ప్రజా జ్యోతి)**

తెలంగాణ రాష్ట్రంలో రైతుల పట్ల అభిమానంతో మాజీ మంత్రివర్యులు కల్వకుంట్ల తారక రామారావు, తన్నీరు హరీష్ రావు, కృష్ణ అర్జున్ లాగా కలియ తిరుగుతూ సమస్యలను ఎండగట్టడంలో ముందున్నడం చూసి ఓర్వలేక కేంద్రంలో బిజెపి పార్టీ, రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రాంతీయ పార్టీ అయినటువంటి బిఆర్ఎస్ పార్టీని రాష్ట్రంలో బొంద పెట్టాలని సీఎం రేవంత్ రెడ్డి చూస్తున్నాడని ఇది సరైంది కాదని తెలంగాణ ప్రజలు తొందరలోనే వారికి బుద్ధి చెప్తారని మాజీ ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి అన్నారు. శుక్రవారం యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణంలో రహదారి బంగ్లాలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ రాష్ట్రంలో యువతరం ఎదగకుండా కేంద్రంలో నరేంద్ర మోడీ రాష్ట్రంలో రేవంత్ రెడ్డి చూస్తున్నాడని అందుకు టిఆర్ఎస్ రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షులు కేటీఆర్ పై పెడుతున్న కేసు అందుకు సాక్షమన్నారు. తొందరలోనే స్థానిక సంస్థలు ఎన్నికలు గ్రామాలలో జరుగుతాయని తెలుసుకొని బీఆర్ఎస్ పార్టీని పూర్తిగా నిర్వరియం చేసేందుకు కుట్ర పని కేటీఆర్ పై కేసులు విధించడం సరైన పద్ధతి కాదన్నారు. బడే బాయి చోటీ భాయ్ రహస్య ఒప్పందాలు కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వం చేసుకుని కేటీఆర్ పై గవర్నర్ చేత కేసులు పెట్టాలని చూస్తున్నారన్నారు. తెలంగాణ రాష్ట్రంలో బిఆర్ఎస్ ప్రభుత్వం ఈ ఫార్మర్స్ పెట్టడం వల్ల ప్రభుత్వానికి ఆదాయం వచ్చిందన్నారు. ప్రాంతీయ పార్టీ వల్లనే తెలంగాణ రాష్ట్రం వచ్చింది అన్న సంగతి రేవంత్ రెడ్డి మర్చిపోకూడదు అన్నారు. కెసిఆర్ రుణం రేవంత్ రెడ్డి తీర్చుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ పట్టణ అధ్యక్షుడు పుట్ట మల్లేష్, మాజీ జెడ్పిటిసి బోట్ల పరమేశ్వర్, మాజీ పట్టణ అధ్యక్షుడు మొరిగాడి వెంకటేష్, గంగాధర్ సుధీర్, మాటూరు రవి, చిమ్మి శివమలు, కొమ్మరాజుల అశోక్, ఫయాజు తదితరులు పాల్గొన్నారు.

# బ్లాక్ స్పాట్స్ ను తగ్గించి ప్రమాదాల నివారణకు చర్యలు

**- జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్**

**అద్దంకి -నార్కట్ పల్లి రహదారి పై అధికారులతో కలిసి పరిశీలన**

**విలేజ్ రోడ్ సేఫ్టీ కమిటీలతో చర్చించి, తగు ఏర్పాట్లు**

మిర్యాలగూడ, నవంబర్ 21,( ప్రజాజ్యోతి ): రోజు రోజుకి పెరిగిపోతున్న రోడ్డు ప్రమాదాలను నివారించేందుకు బ్లాక్ స్పాట్స్ ను తగ్గించే చర్యలు చేపడుతున్నట్లు జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవర్ తెలిపారు. శుక్రవారం నేషనల్ హైవే అధికారులతో కలిసి అద్దంకి-నార్కట్పల్లి రహదారిపై ప్రమాదాలు ఎక్కువగా జరిగే బ్లాక్ స్పాట్ ను పరిశీలించారు. తరచూ జరుగుతున్న ప్రమాదాల గల కారణాలను స్థానికులతో మాట్లాడి తెలుసుకున్నారు. అనంతరం మిర్యాలగూడలో విలేకరులతో మాట్లాడుతూ ప్రమాదాలను నివారించేందుకు రహదారి పక్కన ఉన్న గ్రామాలకు సంబంధించిన విలేజ్ రోడ్ సేఫ్టీ కమిటీలతో ప్రమాదాలపై కారణాలను చర్చించామన్నారు. ప్రమాదాలకు ముఖ్య కారణం మితిమీరిన వేగం, రాంగ్ రూట్ ప్రయాణం, రహదారిపై సరైన వెలుతురు లేకపోవడం వలన ఎక్కువ ప్రమాదాలు జరుగుతున్నట్లు గుర్తించామన్నారు. దీనికి తోడు కొన్నిచోట్ల ఏర్పాటు చేసిన స్పీడ్ బ్రేకర్లు ప్రమాదాలకు కారణం అవుతున్నట్లు కూడా గుర్తించామన్నారు. తాము గుర్తించిన అంశాలను హైవే అధికారులతో మాట్లాడి సరి చేయనున్నట్లు తెలిపారు. గత ఏడాది నల్లగొండ జిల్లాలో 59 బ్లాక్ స్పాట్స్ ను గుర్తించామని, ఆయా ప్రదేశాలలో మార్పులు చేయటం వలన ప్రమాదాలను నివారించి 43 కు తీసుకువచ్చామ న్నారు. ఈ సంవత్సరం కూడా ప్రత్యేక దృష్టి సారించి ఎక్కువగా ప్రమాదాలు జరిగే బ్లాక్ స్పాట్స్ ను తగ్గించేలా కృషి చేస్తామన్నారు. ప్రజలు కూడా ట్రాఫిక్ నిబంధనలు పాటించి, రోడ్డు ప్రమాదాలు జరగకుండా తమ వంతు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మిర్యాలగూడ డి.ఎస్.పి కె రాజశేఖర్ రాజు, సిఐలు నాగభూషణరావు, జె.సోమ నరసయ్య, పి ఎన్ డి ప్రసాద్, హైవే అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నాంపల్లిలో మండల స్థాయి చెకుముకి టాలెంట్ టెస్ట్ సంబరాలు- 2025

## విజేతలకు ఎంఈఓ మల్లికార్జున్ రావు సర్టిఫికెట్ల ప్రధానం



**నాంపల్లి,నవంబర్,21(ప్రజాజ్యోతి):**

మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం మండల స్థాయి చెకుముకి టాలెంట్ టెస్ట్ సంబరాలు - 2025 జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మండల విద్యాధికారి మల్లికార్జునరావు హాజరై మాట్లాడారు. విద్యార్థుల్లో సైన్స్ పట్ల ఆసక్తి, సృజనాత్మకత శక్తిని వెలికి తీయడానికి చెకుముకి సైన్స్ ఉపయోగపడుతుందన్నారు. శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించడమనే లక్ష్యంతో కృషి చేస్తున్న సంస్థ జనవిజ్ఞాన వేదిక అన్నారు. శాస్త్రీయ ఆలోచనలు పరిశీలన శక్తిని, సైన్స్ అధ్యయనాన్ని ప్రోత్సహించడానికి శాస్త్రీయ ఆలోచనలు, సైన్స్ అధ్యయనాన్ని ప్రోత్సహించడం, మూఢనమ్మకాలకు వ్యతిరేకంగా ప్రజలను చైతన్యం చేయడం సైన్స్ ఉపయోగపడుతుందని తెలిపారు. అదేవిధంగా శాస్త్రవేత్తలుగా ఎదగటానికి తోడ్పడే విధంగా రూపొందించిన సైన్స్ సంబరాలకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేయూతనిచ్చి ప్రోత్సహిస్తుందన్నారు. అనంతరం చెకుముకి టెస్ట్ విజేతలను మండల విద్యాధికారి ప్రకటించారు. హైస్కూల్ విభాగంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పసునూరు, ప్రైవేటు విభాగంలో గాంధీజీ హైస్కూల్ ఇంగ్లీష్ మీడియం, గురుకుల విభాగంలో మోడల్ స్కూల్ విజేతలుగా నిలిచారు. విజేతలకు ఎంఈఓ మల్లికార్జున్ రావు చేతుల మీదుగా సర్టిఫికెట్లు ప్రధానం చేసి అభినందించారు. జిల్లా స్థాయి చెకుముకి టెస్ట్ సంబరాలు నవంబర్ 28, 2025 న నల్లగొండ జిల్లా కేంద్రంలోని కోమటిరెడ్డి ప్రతీక్ స్మారక ఆడిటోరియంలో నిర్వహించబడుతుందని చెప్పారు. కార్యక్రమంలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు అజయ్ కుమార్, శ్రీనివాస రావు, టీఎస్ యుటిఎఫ్ మండల అధ్యక్షులు జింకల సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి కస్పరాజు వెంకన్న, సిఆర్పి కేశవులు, పాఠశాల ఉపాధ్యాయులు రవీందర్, ముత్యాలు, మహేష్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్టీఆర్ ఆశయాలు సాధించాలి

**ఎన్టీఆర్ విగ్రహ ఏర్పాటుకు భూమి పూజ**

**గరిడేపల్లి,నవంబర్ 21, (ప్రజా జ్యోతి):**


స్వర్గీయ ఎన్టీఆర్ యుగ పురుషుడని ఆయన ఆశయ సాధన కొరకు ప్రతి ఒక్కరు పనిచేయాలని టిడిపి హుజూర్నగర్ నియోజకవర్గం ఇంచార్జ్ మండవ వెంకటేశ్వర్లు గౌడ్ పిలుపునిచ్చారు. శుక్రవారం గరిడేపల్లి మండలం తాళ్ల మల్కాపురం గ్రామంలో ఎన్టీఆర్ విగ్రహం ఏర్పాటుకు భూమి పూజ చేసిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్టీఆర్ తెలుగుదేశం హయాంలో తెలంగాణ ప్రాంతం అభివృద్ధిలో దూసుకుపోయిందని ఈ ప్రాంతంలో ఉన్న పటేల్, పట్వారి వ్యవస్థను రద్దుచేసి ప్రజలకు స్వేచ్ఛ స్వతంత్రాలు తీసుకువచ్చిన నాయకుడని కొనియాడారు. మహిళలకు ఆస్తిలో సమాన హక్కు , మండల వ్యవస్థను ఏర్పాటు చేసి ప్రభుత్వ వ్యవస్థలన్నింటిని ప్రజల చెంతకు చేర్చిన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు. రెండు రూపాయలకే కిలో బియ్యం అందించి పేదల దేవుడిగా ఎన్టీఆర్ ప్రజల గుండెల్లో నిలిచిపోయారని తెలిపారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చెరుకు రామయ్య గౌడ్ , గ్రామ పార్టీ అధ్యక్షుడు చామకూరి రామ్మూర్తి గౌడు , బత్తిని లక్ష్మయ్య గౌడ్ , పెండెం అంజయ్య గౌడ్ , పెండం ధన మూర్తి గౌడ్ , కోట వెంకటేశ్వర్లు , కోట రామచంద్రు , అనంతు నరసయ్య గౌడ్ , అనంతు రాములు గౌడ్ , ఎన్టీఆర్ అభిమానులు మామిడి వెంకటేశ్వర్లు గౌడ్ మండవ సత్యం గౌడ్ తదితరులు పాల్గొన్నారు

# శ్రీ లక్ష్మీ నరసింహస్వామి ఆలయం లో అమ్మవారికి ఉంజల్ సేవ..



**యాదగిరిగుట్ట నవంబర్21(ప్రజా జ్యోతి)**

శ్రీ స్వామి వారి ఆలయంలో శుక్రవారం ఆండాళ్ అమ్మ ఊంజల సేవోత్సవం పాంచరాత్ర ఆగమ శాస్త్ర ప్రకారం ఆలయ అర్చకులు నిర్వహించారు. సాయంత్రం వేళ అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించి ఊరేగించారు. అమ్మవారికి మహిళలు మంగళహారతులతో స్వాగతం పలికారు. అమ్మవారిని ప్రధాన ఆలయం నందు అద్దాల మండపంలో అధిష్టింపజేసి ఊంజల్ సేవోత్సవం నిర్వహించారు....





# చేనేత కార్మిక సంఘం పోరాట ఫలితమే - రుణమాఫీ

## సమస్యల సాధనకై కదిలి వచ్చిన కార్మికులకు, స్పందించిన ప్రభుత్వానికి - కృతజ్ఞతలు

### గుండు వెంకటనర్సు చేనేత కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి

**మోత్కూర్ నవంబర్ 21 (ప్రజా జ్యోతి)**

యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూర్ చేనేత కార్మికుల సమస్యలు పరిష్కరించి, చేనేత రుణమాఫీ, నేతన్న భరోసా వెంటనే అమలు చెయ్యాలని, చేనేత కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ పిలుపుతో సమస్యల సాధనకై కదలి వచ్చిన చేనేత కార్మికులకు, యాదాద్రి భువనగిరి జిల్లా కమిటీ, పేరు పేరునా కృతజ్ఞతలు తెలియ చేస్తుందని, చేనేత కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి, గుండు వెంకటనర్సు, ప్రకటనలో తెలిపారు. ఆయన మోత్కూర్ లో పత్రికా ప్రతినిధులతో మాట్లాడుతూ. ప్రభుత్వం చేనేత కార్మికులకు చేనేత రుణమాఫీ, నేతన్న భరోసా ప్రకటించి దాదాపు రెండు సంవత్సరాలు కావస్తున్న అమలు చేయడంలో కాలయాపాన



చేస్తుండటంతో, రాష్ట్ర చేనేత కార్మిక సంఘం ఆధ్వర్యంలో మాజీ ఎమ్మెల్సీ చేరుపల్లి సీతారాములు, రాష్ట్ర అధ్యక్షులు, వనం శాంతికూమార్, కార్యదర్శి గంజి మురళి ముషం నరహరి, కార్మికులతో కలసి చేనేత శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు, ని మరియు కమిషనర్ శైలజ రామయ్య కి అనేక సార్లు సమస్యలు పరిష్కరించాలని, కోరడం జరిగిందని తెలిపారు. ఫలితం కనిపించక పోవడం, అమలులో జాప్యం చేస్తుండటంతో, చేనేత సమస్యలు పరిష్కరించి చేనేత రుణమాపి, నేతన్న భరోసా వెంటనే అమలు చెయ్యాలని, జాప్యం లేకుండా నేతన్న బీమా, ఆర్డి 2 అకౌట్లలో ప్రభుత్వం డబ్బులు జమచేయ్యాలని కోరుతూ, కమిషనర్ కార్యాలయం ముందు ధర్నాకు పిలుపు ఇవ్వడం జరిగిదని, పిలుపునందుకొని సమస్యల సాధనకై కార్మికులు కదలిరావడతో స్పందించిన ప్రభుత్వం, చేనేత సమస్యలతో పాటు రుణమాఫీ, నేతన్న భరోసా అమలుకు వెంటనే చర్యలు చేపట్టిందని, ఇది చేనేత కార్మిక సంఘం పోరాట ఫలితమేనని పేర్కొన్నారు. ఎప్పటికైన ప్రభుత్వం చేనేత సమస్యలు పరిష్కరించాలని లేని పక్షంలో చేనేత కార్మిక సంఘం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమాలు నిర్వహిస్తామని అన్నారు.

# సిసిఐ కేంద్రాల వద్ద ట్రాక్టర్లు - వాహనాల భారీ వరుసలు





**మోత్కూర్ నవంబర్ 21 (ప్రజా జ్యోతి)**

యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూర్ మండల కేంద్రంలోని పత్తి సేకరణ వేగం పెరిగిన నేపథ్యంలో సీసీఐ కేంద్రాల వద్ద రోజురోజుకూ ట్రాక్టర్లు, ఆటోలు, లారీలు భారీగా వరుసగా నిలుస్తున్నాయి. ముఖ్యంగా మోత్కూరు మండలం పరిధిలోని సేకరణ కేంద్రాల్లో ఉదయం మొదలు రైతుల రద్దీ ఎక్కువగా ఉండటంతో వాహనాల క్యూలు కిలోమీటర్ల మేర సాగుతున్నాయి. రైతులు తమ పత్తిని అమ్మేందుకు తెల్లవారుఝామునే ట్రాక్టర్లు తీసుకుని వచ్చినా కూడా సాయంత్రం వరకూ బరువు కొలవడానికి ఎదురు చూడాల్సి వస్తోంది. తగిన సిబ్బంది లేకపోవడం, యంత్రాల పనితీరు మందగించడం వల్ల ప్రక్రియ నెమ్మదిగా సాగుతోందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వర్షాలు పడే ప్రమాదం ఉండటంతో పత్తి తడవకుండా జాగ్రత్తలు తీసుకోవడంలో రైతులు ఇబ్బందులు పడుతున్నారు. వాహనాల రద్దీ కారణంగా రహదారి ప్రయాణికులు కూడా అసౌకర్యాన్ని ఎదుర్కొంటు న్నారు. ఈ సందర్భంగా రైతులు సీసీఐ అధికారులు మరిన్ని తూకం యంత్రాలు ఏర్పాటు చేయాలని, సిబ్బంది సంఖ్య పెంచాలని, పత్తి కొనుగోలును వేగవంతం చేయాలని డిమాండ్ చేస్తున్నారు. సమస్యలు పరిష్కారమైతే రైతులకు, వాహనదా రులకు పెద్ద ఉపశమనం లభిస్తుందని వారి అభిప్రాయం.

# మహిళల రక్షణలో ప్రభుత్వాలు విఫలం

## విద్యార్థినుల హక్కుల అమలుకు కఠిన చర్యలు అవసరం

### కేంద్ర కమిటీ సభ్యురాలు మేడబోయిన మమత

**మోత్కూర్ నవంబర్ 21 (ప్రజా జ్యోతి)**

యాదాద్రి భువనగిరి మోత్కూర్ మహిళలకు, విద్యార్థినులకు రక్షణ కల్పించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా విపలమైందని కేంద్రకం సభ్యురాలు మేడబోయిన మమత విమర్శించారు. వారం రోజున స్థానిక మోత్కూరు పట్టణంలోని ఆర్యవైశ్య భవనంలో ఎస్ఎఫ్ఐ యాదాద్రి భువనగిరి జిల్లా గర్ల్స్ కన్వెన్షన్ నిర్వహించడం జరిగింది ముందుగా పట్టణంలో వందలాది విద్యార్థినుల ర్యాలీ నిర్వహించి ప్రారంభ సూచికంగా స్వాతంత్రం ప్రజాస్వామ్యం సోషలిగా లక్ష్యాలు కలిగిన జెండాను మేడమైన మమత గారు ఆవిష్కరించడం జరిగింది అనంతరం జిల్లా గర్ల్స్ కన్వెన్షన్ ఉద్దేశించి మేడమైన మమత మాట్లాడుతూ మాట్లాడుతూ...దేశంలో మహిళలపై దాదులు, హత్యాచారాలు మనాభంగాలు రోజురోజుకు పెరిగిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతి నిమిషానికి మహిళలపై దాడులు జరుగుతున్న పరిస్థితుల్లో ప్రభుత్వాలు ఏ చర్యా తీసుకోవడం లేదని ఆమె విమర్శించారు. సంక్షేమ హాస్టళ్లలో వసతి తీసుకుంటున్న విద్యార్థినులకు సానిటరీ నాప్కిన్లు అందించడం ప్రభుత్వం బాధ్యతగా తీసుకోవాలని కోరారు. 'ఆడపిల్లలను పుట్టనిద్దాం. చదవనిద్దాం.. కాపాడుకుందాం" అనే నినాదంతో ఎస ముందుకు సాగుతుందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం తమ మేనిఫెస్టోలో విద్యార్థినులకు ఇచ్చిన స్కూటీల హామీని వెంటనే నెరవేర్చాలని డిమాండ్ చేశారు. సంక్షేమ హాస్టళ్లలో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్క రించడంలో ప్రభుత్వం విఫలమైందని విమర్శిచారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న నూతన జాతీయ విద్యా విధానం విద్యా వ్యవస్థను కాషాయ వర్ణం చేయడానికి ఉపయోగపడుతుందన్నారు,అమ్మాయిలు స్వేచ్ఛగా తిరగడానికి మరియు వారి పని, విద్య, వివాహం మరియు సామాజిక సంబంధాలను ప్రభావితం చేసే నిర్ణయాలు తీసుకునే వారి సామర్థ్యంపై విస్తృతమైన పరిమితులను విధించబడ్డాయని అన్నారు. అదేవిధంగా ఐద్వా జిల్లా కార్యదర్శి బట్టుపల్లి అనురాధ మాట్లాడుతూ సమాజంలో లింగ వివక్షత నిర్మూలన కోసం ప్రతి ఒక్కరు పోరాడాలని వారన్నారు. నిత్యం మహిళా మీద జరుగుతున్న దాడులకు ప్రత్యేక చట్టాలు తేవాలని వారు అన్నారు. మహిళలకు ఇచ్చిన హామీలకు నెరవేర్చడంలో పాలక ప్రభుత్వాలు వికలాం పర్యాయని రోజు రోజుకు ఆడపిల్లలపై అత్యాచారాలు జరుగుతున్నదని ప్రభుత్వాలు చట్టాలు చేస్తున్న గాని నామమాత్రంగానే అమలయ్యే పరిస్థితి నెలకొంది అమ్మాయిలపై జరుగుతున్న దాడులు పోలీస్ యంత్రాంగం యంత్రాంగం ముందుండాలని అన్నారు, ఇంకా ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి లావుడియ రాజు జిల్లా ఉపాధ్యక్షులు వేముల నాగరాజు, ఈర్ల రాహుల్, హిందు రాణి, దరావత్ జగన్, పుట్టల ఉదయ్,జిల్లా కమిటీ సభ్యులు, నేహాల్,నరేందర్,నాయకులు అక్షిత, నాయకులు మానస, ప్రశాంతి, ప్రసన్న,మానస,కావేరి, విద్యార్థులకు తదితరులు పాల్గొన్నారు.





# మోటకొండూరు తాసిల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా.

**తాసిల్దారు నాగ దివ్య కు వినతి అందజేత.**

**ఆలేరు నవంబర్ 21 (ప్రజా జ్యోతి)**

యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూరు మండలంలోని దేవాలయానికి సంబంధించిన భూమిని దేవాలయానికి కేటాయించాలని శివాలయ అయ్యప్ప స్వామి భక్తులు తాసిల్దారు నాగ దివ్య కు శివాలయ అయ్యప్ప స్వామి భక్తులు వినతి పత్రం ఇచ్చి భూమి కేటాయించాలని కోరారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మా యందు దయ తలసి అధికారులు వెంటనే సర్వే నిర్వహించి ఆలయ భూమిని కాపాడాలన్నారు. ఈ కార్యక్రమంలో శివాలయ అయ్యప్ప స్వామి భక్తులు పాల్గొన్నారు.



# విద్యార్థులు చలికి తట్టుకునేలా రగ్గులు పంపిణీ చేయాలి

- ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు ఆకారపు నరేష్




**హాలియా,నవంబర్21(ప్రజా జ్యోతి)**

సంక్షేమ హాస్టల్లో ఉండే విద్యార్థులకు చలికి తట్టుకునే రగ్గులు పంపిణీ చేయాలని ఎస్ఎఫ్ఐ నల్లగొండ జిల్లా అధ్యక్షుడు ఆకారపు నరేష్ శుక్రవారం అనుముల మండల తాహాసిల్దార్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో రోజురోజుకు ఉష్ణోగ్రత పడిపోయి చలి తీవ్రత పెరుగుతుండడంతో స హాస్టల్ విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆరోపించారు. అద్దె భవనాలలో కిటికీలు డోర్లు లేక నానా అవస్థలు పడుతున్నారని తక్షణమే పేద మధ్యతరగతి విద్యార్థుల వసతి గృహాలకు కిటికీలు డోర్లు ఏర్పాటు చేయించాలని కోరారు. చలికి తట్టుకునే దుప్పట్లు స్వెటర్లు ప్రభుత్వం ద్వారా గాని,కలెక్టర్ ప్రత్యేక నిధి ద్వారా గాని అందించి కాపాడాలని కోరారు. అలాగే వసతి గృహాలలో ఉండే విద్యార్థులు ఉదయం పూట చల్లని నీళ్లతో స్నానాలు చేయడం ద్వారా జలుబు దగ్గు జ్వరం బారిన విద్యార్థులు పడుతున్నారని తక్షణమే వేడి నీరు అందించేందుకు ఏర్పాట్లు చేయాలన్నారు. లేనియెడల విద్యార్థులతో కలిసి ఆందోళనలు నిర్వహిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ డివిజన్ కార్యదర్శి కోరే రమేష్, ఉపాధ్యక్షులు వర్షిత్ రవి,చందు వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

# సత్వర న్యాయం అందించడం కోసం కృషి చేస్తా

## -అదనపు జిల్లా న్యాయమూర్తి డాక్టర్ ఎం రాధాకృష్ణ చౌహన్

కక్షిదారులందరికీ సత్వర న్యాయం అందించడం కోసం తన వంతు కృషి చేస్తానని అదనపు జిల్లా న్యాయమూర్తి డాక్టర్ ఎం రాధాకృష్ణ చౌహన్ అన్నారు.

శుక్రవారం హుజూర్ నగర్ రెండవ అదనపు జిల్లా కోర్టుకి ఇంచార్జ్ న్యాయమూర్తి గా వచ్చిన డాక్టర్ ఎం రాధాకృష్ణ చౌహాన్ కి హుజూర్ నగర్ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పూల బొకే లతో గజమాలతో ఘనంగా సత్కరించారు. న్యాయమూర్తి చౌహాన్ మాట్లాడుతూ జిల్లా పరిధిలో అదనపు జిల్లా న్యాయమూర్తిగా పనిచేయడం తన అదృష్టంగా భావిస్తున్నానని అన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జ్ పి మారుతి ప్రసాద్, అదనపు జూనియర్ సివిల్ జడ్జి శ్రీమతి అయోషా షరీన్, బార్ అసోసియేషన్ అధ్యక్షులు సాముల రాంరెడ్డి , ప్రధాన కార్యదర్శి చనగాని యాదగిరి, ఉపాధ్యక్షులు జక్కుల నాగేశ్వరరావు, న్యాయవాదులు తదితరులు పాల్గొన్నారు.



# తక్షణమే ఆపరేషన్ కగార్, ఎన్ కౌంటర్ లను ఆపాలి

## - సీపీఐ ఎం.ఎల్ న్యూడెమోక్రసీ




**భూదాన్ పోచంపల్లి, నవంబర్ 21 (ప్రజాజ్యోతి)**

చట్టాలు, కోర్టులు ఉనికిలో ఉన్నప్పటికీ రాజ్యాంగ బద్దంగా కోర్టుకు అప్పజెప్పకుండా ప్రాణాలతో పట్టుకొని కాల్చి చంపడం రాజ్యాంగ విరుద్ధం కాదా? అని సీపీఐ ఎం.ఎల్ న్యూడెమోక్రసీ పోచంపల్లి పట్టణ కార్యదర్శి పగడాల శివ ప్రశ్నించారు. సీపీఐ ఎం.ఎల్ న్యూడెమోక్రసీ కేంద్ర కమిటీ పిలుపు మేరకు శుక్రవారం రోజున బూటకపు ఎన్ కౌంటర్ లను,ఆపరేషన్ కగార్ ను తక్షణమే నిలిపివేయాలని డిమాండ్ చేస్తూ భూదాన్ పోచంపల్లి మండలంలోని దంతూరు గ్రామంలో సీపీఐ ఎం.ఎల్ న్యూడెమోక్రసీ నాయకులు నిరసన తెలిపారు. సీపీఐ ఎం.ఎల్ న్యూడెమోక్రసీ శ్రేణులు ప్రజా వ్యతిరేక ఆపరేషన్ కగార్, బూటకపు ఎన్ కౌంటర్ లను ఆపాలని, ఎన్ కౌంటర్ లపై సుప్రీమ్ కోర్టు సిట్టింగ్ జడ్జీ చే న్యాయ విచారణ జరపాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పోతగల్ల నర్సింహా, కొత్త బాబు యాదవ్, పాక లింగుస్వామి, పందుల సత్తయ్య, పాక కొండయ్య, పోలాజు సత్యనారాయణ, గంగదారి అంజయ్య, ఉయ్యాల శ్రీను, గంగదారి అశోక్, పోలాజు మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# దామెరలో సీసీ రోడ్డు పనులు ప్రారంభం



**నాంపల్లి, నవంబర్,21(ప్రజా జ్యోతి):**

మండలంలోని దామెర గ్రామంలో పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ విభాగం నిధుల నుంచి శుక్రవారం సీసీ రోడ్ నిర్మాణ పనులు కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. గ్రామాల సంక్షేమ అభివృద్ధి లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తుంది. సీసీ రోడ్ల నిర్మాణం పనులు నాణ్యతతో కూడి ఉండాలని స్థానికులు కోరారు. ఈ కార్యక్రమంలో కాంట్రాక్టర్ నీలా రవికుమార్, సబ్ కాంట్రాక్టర్ ఏరెడ్ల నారాయణ రెడ్డి, తాజా మాజీ వార్డు సభ్యులు దామెర ఉత్తరయ్య, గ్రామ ప్రజలు బచ్చనబోయిన ముత్యాలు, బల్సుల శ్రీనివాస్, గాధగోని పాపయ్య, బుసిపాక నరసింహ, పంగ మల్లేస్, ఊరుపక్క స్వామి, దామెర మల్లయ్య, అబ్బనబోయిన పెద్దయ్య తదితరులు పాల్గొన్నారు.

## పేరూరు హై లెవెల్ వంతెనకు భూమి పూజ

**హాలియా,నవంబర్21( ప్రజా జ్యోతి)**



మండలంలోని పేరూరు సోమసముద్రం చెరువు అలుగుపై ఉన్న హై లెవెల్ వంతెన నిర్మాణం కోసం శుక్రవారం మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కుందూరు వెంకట్ రెడ్డి భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత భారీ వర్షాలతో సోమసముద్రం చెరువు అలుగు లో లెవెల్ వంతెన తెగిపోవడంతో నూతన హై లెవెల్ వంతెన నిర్మాణం కోసం స్థానిక ఎమ్మెల్యే కుందూరు జైవీర్ రెడ్డి రూ. 25 లక్షల రూపాయలు మంజూరు చేయించినట్లు తెలిపారు. యుద్ధ ప్రాతిపదికన హై లెవల్ వంతుల నిర్మాణం పూర్తి చేస్తామని తెలిపారు. అంతకుముందు పేరూరు సోమసముద్రం చెరువులో చేప పిల్లలను వదిలారు. కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ అధికార ప్రతినిధి కాకునూరు నారాయణ గౌడ్, తహసీల్దార్ రఘు,జిల్లా యూత్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు గౌనీ రాజా రమేష్ యాదవ్ ఆర్ అండ్ బి పాల్గొన్నారు.

# జర్నలిస్టుల దీర్ఘకాలిక సమస్యలనుపరిష్కరించాలి

తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ సూర్యాపేట జిల్లా(టి డబ్ల్యూ జె ఎఫ్)

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన వాగ్దానాలు నీటిమీద రాతలేనా

జిల్లాఅధ్యక్ష,కార్యదర్శి అయిత గాని రాంబాబు గౌడ్,బుక్క రాంబాబు

**సూర్యాపేట జిల్లా ప్రతినిధి నవంబర్ 21(ప్రజాజ్యోతి):**

దీర్ఘకాలికంగా పెండింగ్ లో ఉన్న జర్నలిస్ట్ సమస్యలను వెంటనే పరిష్కరించాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు శుక్రవారం జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్ కు వినతి పత్రం ఇచ్చి అనంతరం మాట్లాడారు. పెండింగ్ లో ఉన్న ఇండ్ల స్థలాలు, అక్రిడేషన్ కార్డులు, హెల్త్ కార్డులు, మహిళా జర్నలిస్టులకు రాత్రిపూట రవాణా సౌకర్యం,రిటైర్డ్ జర్నలిస్టులకు పెన్షన్ జర్నలిస్టులకు గత ప్రభుత్వ పాలనలో ఇచ్చిన హామీలను నెరవేర్చలేదు,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వచ్చిన తర్వాత అయినా జర్నలిస్టుకు సముచిత స్థానం కల్పిస్తారు అనుకుంటే ప్రతిపక్షంలో ఉన్నప్పుడు రేవంత్ రెడ్డి ఇచ్చిన మాటను నీటి మీద రాతలాగే మిగిలిపోయాయని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక జీవో తీసుకొచ్చి వెంటనే జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఇప్పటికే అక్రిడేషన్ కాలపరిమితి ముగిసిపోయిన తిరిగి



రెన్యువల్ చేసుకుంటూ వెళ్తున్నారే తప్ప కొత్త గా వచ్చినటువంటి జర్నలిస్టులకు అక్రిడేషన్ కార్డు లేక,హాస్పటల్లో హెల్త్ కార్డు లేక చాలా ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు. ఇకనైనా తెలంగాణ ప్రభుత్వం జర్నలిస్టులకు సముచిత స్థానం ఇచ్చి వెంటనే సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహ కార్యదర్శి ఎరుకల సైదులు గౌడ్, మోత్కూరి మధు,వేల్పుల ప్రవీణ్,గుడిపురి ప్రభాకర్,బుక్క ఉపేందర్,దోసపాటి అజయ్ గౌడ్,నాయిని రమేష్,వల్దాస్ శంకర్, ఉపేందర్,ముస్కు ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# అయ్యప్ప స్వాములకు అన్నప్రసాద వితరణ

**చౌటుప్పల్, నవంబర్ 21 ( ప్రజా జ్యోతి ) :**

చౌటుప్పల్ పట్టణంలోని శ్రీ సత్యదేవ సహిత అయ్యప్ప దేవాలయంలో శుక్రవారం మాలాధారణ వేసుకున్న అయ్యప్ప భక్తులకు బీమిడి ప్రదీప్ జీ - ప్రణతి దంపతులు వారి కుమారుడు అభినవ కార్తికేయ, కూతురు హరిణి బాయి, అమ్మ నర్సమ్మ కుటుంబ సభ్యులు అన్నప్రసాద వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీ సత్యదేవ సహిత అయ్యప్ప దేవాలయం అధ్యక్షులు కామిశెట్టి భాస్కర్ గురుస్వామి, వ్యవస్థాపక అధ్యక్షులు బోబ్బిళ్ళ మురళి గురుస్వామి, గురు స్వాములు చింతల సాయిలు, దేవరపల్లి గోవర్ధన్ రెడ్డి, కంచరకుంట్ల వెంకట్ రెడ్డి, సుక్క సుదర్శన్, ఉస్కాగుల నాగరాజు, కుంటల శశికాంత్, పాశం కృష్ణ తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా పట్టణంలోని వలిగొండ రోడ్డులో ఉన్న శ్రీ బాలాజీ రామకృష్ణ దేవాలయంలో అయ్యప్ప స్వామి నిత్య అన్న సంతర్పణ కార్యక్రమములో బాగంగా అయ్యప్ప స్వామి మలాదరులకు పబ్బు రవీందర్ గౌడ్ - ధనమ్మ దంపతుల కుమారుడు, పబ్బు వినోద్ గౌడ్ - పూజిత, వారి కుమారుడు విహాన్ రుద్విక్ గౌడ్ లు అన్నప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అన్న సంతర్పణ



నిర్వాహకులు తోర్పునూరి నర్సింహ గౌడ్, సన్నిధానం గురుస్వామి చెరుకు అశోక్ గౌడ్, కళ్ళెం నాగరాజు గౌడ్, వరగంటి వెంకటేష్ గౌడ్, స్వాములు పోల్దాస్ రాజు, చెరుకు రాము గౌడ్, దాసరి మురళిస్వామి, చెవగోని గణేష్ గౌడ్, మార్గం శేఖర్, బందారాపు శివగౌడ్, తోర్పునూరి సాయి, సాయిలుగౌడ్, ఆలయం ప్రధాన అర్చకులు బ్రహ్మశ్రీ పగిడోజు సంతోష్ కుమార్ శాస్త్రి తదితరులు పాల్గొన్నారు.

# గులాం రసూల్ త్యాగాలు మరువలేనివి

## సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు శేఖర్ రెడ్డి




**చౌటుప్పల్, నవంబర్ 21 ( ప్రజా జ్యోతి ) :**

ప్రజా ఉద్యమాలలో గులాం రసూల్ చేసిన త్యాగాలను మరువలేమని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పల్లె శేఖర్ రెడ్డి అన్నారు. చౌటుప్పల్ పట్టణంలోని సిపిఐ కార్యాలయంలో శుక్రవారం గులాం రసూల్ 10వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా శేఖర్ రెడ్డి మాట్లాడుతూ రసూల్ సిపిఐ రాష్ట్ర కంట్రోల్ కమిషన్ చైర్మన్ గా, రెండు సార్లు జడ్పీటీసీ గా, ఎంపీటీసీ గా విశేష సేవలందించారని, రాచకొండ ఫీల్డ్ ఫైరింగ్ రేంజ్ వ్యతిరేక ఉద్యమంలో అగ్రభాగన ఉండి వేలాది ఎకరాల భూములను కాపాడడంలో రసూల్ పాత్ర మరువలేనిదని, రాచకొండ తండాలలో గిరిజనులకు ఆరాధ్యుడుగా రసూల్ నిడిచాడని, ఆయన చేసిన సేవలను గిరిజనులు ఎల్లకాలం గుర్తుంచుకుంటారని అన్నారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో ప్రజాప్రతినిదిగా ఉంటు అధికారులను మెప్పించి అనేక సంక్షేమ కార్యక్రమాలు నిర్వహించెవారన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ మున్సిపల్ కార్యదర్శి పగిళ్ల మోహన్ రెడ్డి, నాయకులు కొండూరి వెంకటేష్, టంగుటూరు రాములు, రొండి నర్సింహా, బద్దుల సుధాకర్, ఉబ్బు దర్శన్ తదితరులు పాల్గొన్నారు.

# పేలుడు బాధితునికి రాజీవ్ స్మారక ట్రస్ట్ అండ



**చౌటుప్పల్, నవంబర్ 21 (ప్రజా జ్యోతి ):**

వెల్డింగ్ గ్యాస్ పేలుడు ఘటనలో గాయపడిన చౌటుప్పల్ పట్టణానికి చెందిన ఎండి హమీద్‌ను రాజీవ్ స్మారక ట్రస్ట్ సభ్యులు శుక్రవారం పరామర్శించారు. బాధితుడి చికిత్స నిమిత్తం ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ రావుల మాధవరెడ్డి సహకారంతో రూ.15 వేల ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ ప్రధాన కార్యదర్శి ఎంఏ ఖయ్యూం, సభ్యులు నల్ల నరసింహ, మాజీ కౌన్సిలర్ ఎండి బాబా షరీఫ్, షాదీ ఖానా చైర్మన్ షేక్ కరీం, కాంగ్రెస్ నాయకులు జానీ బాబు, ఎజాస్, చాంద్ పాషా తదితరులు పాల్గొన్నారు.

# నిఖత్ జరీన్‌కు స్వర్ణం..

**హైదరాబాద్,**

భారత స్టార్ బాక్సర్, తెలంగాణ తేజం నిఖత్ జరీన్ మరోసారి ప్రపంచ వేదికపై సత్తా చాటారు. గ్రేటర్ నోయిడాలో జరుగుతున్న ప్రపంచ బాక్సింగ్ కప్ ఫైనల్స్‌లో ఆమె స్వర్ణ పతకం కైవసం చేసుకున్నారు. 51 కేజీల విభాగంలో అద్భుతమైన ప్రదర్శనతో విజేతగా నిలిచి దేశానికి, రాష్ట్రానికి గర్వకారణంగా నిలిచారు. ఈ సందర్భంగా నిఖత్‌పై రాజకీయ, క్రీడా ప్రముఖుల నుంచి ప్రశంసల వర్షం కురుస్తోంది. తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి, నిఖత్ జరీన్‌కు హృదయపూర్వక అభినందనలు తెలిపారు. అంతర్జాతీయ వేదికపై మరోసారి దేశ ఖ్యాతిని ఇనుమడింపజేశారని కొనియాడారు. నిఖత్ అసాధారణ విజయం యువతకు, వర్ధమాన క్రీడాకారులకు గొప్ప స్ఫూర్తినిస్తుందని సీఎం పేర్కొ న్నారు. ఆమె భవిష్యత్ ప్రయత్నాల్లోనూ మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు 'ఎక్స్' వేదికగా స్పం దిస్తూ, భారత బాక్సర్ల అపూర్వ విజయంతో దేశం గర్విస్తోందని అన్నారు. ముఖ్యంగా, తెలంగాణ బిడ్డ అయిన నిఖత్ జరీన్ తన అద్భుతమైన పంచ్‌లతో స్వర్ణం గెలవడంపై ప్రత్యేక అభినందనలు తెలిపారు.

# ప్రజా పోరాటాల యోధుడు గులాం రసూల్

**సంస్థాన్ నారాయణపురం,**

నవంబర్ 21, ( ప్రజాజ్యోతి) : సిపిఐ రాష్ట్ర మాజీ కంట్రోల్ కమిషన్ చైర్మన్ గులాం రసూల్ గొప్ప ప్రజా పోరాటాల యోధుడని సిపిఐ మండల కార్యదర్శి దుబ్బాక భాస్కర్ అన్నారు. సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలోని సిపిఐ పార్టీ కార్యాలయంలో శుక్రవారం గులాం రసూల్ పదవ వర్ధంతి ని నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా దుబ్బాక భాస్కర్ మాట్లాడుతూ మునుగోడు నియోజకవర్గంలో అనేక ఉద్యమాలకు నాయకత్వం వహించిన గొప్ప పోరాట యోధుడు గులాం రసూల్ అన్నారు. రాచకొండ ప్రాంతం నుంచి ఫీల్డ్ ఫైరింగ్ రేంజ్, బీడీఎల్ కంపెనీలను రద్దు చేయించిన ఘనత రసూల్ కే దక్కిందన్నారు. ఫీల్డ్ ఫైరింగ్ రేంజ్ బీడీఎల్ కంపెనీలతో రాచకొండ అటవీ ప్రాంతం తో పాటు గిరిజన తండాలన్నీ తరలిపోయే ప్రమాదం నుంచి గులాం రసూల్ కాపాడారన్నారు. ఫ్లోరిన్ నీటి నుంచి ప్రజలను రక్షించడానికి కృష్ణా జలాల ఏకైక లక్ష్యమని ప్రజలందరినీ సమీకరించి కృష్ణా జలాల కోసం గులాం రసూల్ పోరాడారని తెలిపారు. ఈ ప్రాంత ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు ఉద్యమాల రూపంలో ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేవాడని తెలిపారు. సిపిఐ పార్టీని బోలోపేతం చేయడంలో గులాం రసూల్ ఎనలేని కృషి చేశాడన్నారు. జనగామ గ్రామ సర్పంచ్ గా, ఎంపీటీసీగా, రెండు పర్యాయాలు మండల జడ్పిటిసి సభ్యునిగా నిరంతరం ప్రజల మధ్యనే ఉంటూ ప్రజల కోసమే ఉద్యమాలు చేసిన గొప్ప వ్యక్తి అన్నారు. ఇక చేసిన పోరాటాల స్ఫూర్తితో మరిన్ని ఉద్యమాలను నిర్వహించాలని కార్యకర్తలను కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ యాదాద్రి భువనగిరి జిల్లా సమితి సభ్యులు చిలువేరు అంజయ్య ,కలకొండ సంజీవ, మండల కార్యవర్గ సభ్యుడు వీరమల్ల యాదయ్య , పట్టణ కార్యదర్శి పల్లె మల్లారెడ్డి సహాయ కార్యదర్శి పందుల యాదగిరి, ఏఐటియుసి మండల అధ్యక్షుడు దుబ్బాక సంజీవ, మాజీ ఎంపీటీసీ రుద్ర రాములు, సింగిల్ విండో డైరెక్టర్ ముత్యాల అంజయ్య, నాయకులు బైకని రాజు, కొండూరు స్వామి, సింగపంగ రమేష్, ఉప్పరగొని గిరి, ఈద మల్లయ్య, చిలువేరు అంజయ్య, నేనావత్ రవి నాయక్ తదితరులు పాల్గొన్నారు.




# మత్స్యకారుల బలోపేతమే ప్రభుత్వ లక్ష్యం

**హాలియా,నవంబర్21(ప్రజా జ్యోతి)**

మత్స్యకారుల కుటుంబాలను ఆర్థికంగా బలోపేతం చేసేందుకే చాప పిల్లలు పంపిణీ చేసినట్లు అనుముల మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు అన్నారు.శుక్రవారం మండలంలోని పేరూరు సోమసముద్రం చెరువులో ప్రపంచ మత్స్యకారుల దినోత్సవ సందర్భంగా చేప పిల్లలను కాంగ్రెస్ నాయకులు వారి చేతుల మీదుగా సోమసముద్రం చెరువులో వదిలిపెట్టారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మత్స్యకారుల సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ పార్టీ పనిచేస్తుందని చెప్పారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కుందూరు వెంకటరెడ్డి,కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి కాకునూరి నారాయణ గౌడ్,అనుముల మండల



తహసిల్దార్ రఘు,జిల్లా మాజీ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు రాజా రమేష్ యాదవ్, మైనార్టీ సెల్ అధ్యక్షుడు మజహార్ మోహినుద్దీన్,ఆర్ ఐ నవీన్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కుందూరు రాజేందర్ రెడ్డి,పొదిల కృష్ణ,పిల్లి ఆంజనేయులు,రిక్కల సుధాకర్ రెడ్డి,పేరూరు దేవస్థానం చైర్మన్ కొండారెడ్డి,జానీ పాషా,గౌస్ మియా, శోభన్ బాబు,యూసుఫ్,అస్గర్ అలీ పాల్గొన్నారు.

# పెండింగ్ లో ఉన్న పీజు రీయింబర్స్ మెంట్ స్కాలర్ షిప్ లు వెంటనే విడుదల చేయాలి

**హాస్టల్ విద్యార్థులకు పెరిగిన కాస్మోటిక్ చార్జీలు వెంటనే చెల్లించాలి**

**మోత్కూరు మండల కేంద్రంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలి**

**విద్యారంగ సమస్యలను, ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించాలని 100 సంవత్సరాల సిపిఐ బస్సు జాత నాయకత్వానికి ఏఎస్ఎఫ్ యాదాద్రి భువనగిరి జిల్లా సమితి పక్షాన వినతి**

**మోత్కూర్ నవంబర్ 21 (ప్రజా జ్యోతి)**

యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూర్ మున్సిపల్ కేంద్రానికి చేరుకున్న సిపిఐ 100 ఏళ్ల ప్రచార బస్సు జాత నాయకత్వానికి విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్లు ఫీజు రియంబర్స్మెంట్ అన్ని ఓకే దఫాలో విడుదల చేయాలని ,



హాస్టల్ విద్యార్థులకు పెరిగిన కాస్మోటిక్ చార్జీలు వెంటనే చెల్లించాలని మోత్కూర్ మున్సిపల్ కేంద్రంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటుకు రాష్ట్ర ప్రభుత్వంతో చర్చించి ఏర్పాటుకు సహకరించాలని బస్సు జాతకు నాయకత్వం వహిస్తున్న సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యురాలు కామ్రేడ్ పశ్య పద్మ, ఏఐవైఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు, కామ్రేడ్ వలి ఉల్లా ఖాద్రి, రైతు సంఘం రాష్ట్ర కోశాధికారి డిజి నరేంద్ర ప్రసాద్ కు వినతి పత్రం రూపంలో అందజేయడం జరిగిందిఈ సందర్భంగా జాతీయ నాయకులు మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్తు దృష్ట్యా పెండింగ్ స్కాలర్షిప్లు ఫీజు రియంబర్స్మెంట్ చెల్లించుటకు రాష్ట్ర ముఖ్యమంత్రి ,రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి విద్యారంగ సమస్యల పరిష్కారానికి సహకరించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతామని వారు తెలిపారు ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఉప్పుల శాంతి కుమార్, జిల్లా నాయకులు సూరారం జానీ , కళ్యాణ్, బెల్లి శ్రీకాంత్, చిప్పలపల్లి వంశి కుమార్ ,బన్నీ మోత్కూర్ అడ్డగూడూరు మండల నాయకులు, రాంపక చందు సోహిత్, తరుణ్ తదితరులు పాల్గొన్నారు.

## మెరుగైన విద్యా బోధనతో విద్యార్థులను తీర్చిదిద్దాలి : అంకతి సత్యం

నిడమానూరు, నవంబర్ 21(ప్రజాజ్యోతి) : మెరుగైన విద్యా బోధనతో విద్యార్థులను ఉన్నతంగా తీర్చిదిద్దేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలని నిడమనూరు మార్కెట్ చైర్మన్ అంకతి సత్యం అన్నారు. మండలంలోని నారమ్మగూడెంలోని జిల్లా పరిషత్, ప్రాథమిక పాఠశాల, అంగన్వాడీ కేంద్రాన్ని శుక్రవారం ఆయన సందర్శించారు. విద్యార్థులకు డిజిటల్ స్క్రీన్ ద్వారా విద్య బోధమ వసతి సౌకర్యాల కల్పనను పరిశీలించారు. విద్యార్థులు, ఉపాధ్యాయుల హాజరు శాతాన్ని పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. విద్యార్థులకు పలు సబ్జెక్టుల్లో ప్రశ్నలు వేసి సమాధానాలు విద్యార్థుల భవిష్యత్తుకు బంగారు బాటలు వేసేందుకు ఉపాధ్యాయులు బాధ్యాయుతంగా పని చేయాలని కోరారు. విద్యార్థులు డిజిటల్ బోధనను సద్వినియోగం చేసుకుని చదువులో రాణించాలని సూచించారు. విద్యార్థుల సంఖ్యను పెంచేందుకు గ్రామ పెద్ద కొండా శ్రీనివాస్ రెడ్డి సహకారంతో చేసిన కృషిని ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కొండా కృష్ణవేణి, మాజీ వైస్ ఎంపీపీ బైరెడ్డి వెంకట్ రెడ్డి, వంట్టెదు మట్టారెడ్డి,నాయకులు ముంగి శివ మారయ్య, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.



# విద్యార్థుల్లో శాస్త్రీయ అవగాహనే చెకుముకి సైన్స్ టాలెంట్ టెస్ట్

**ప్రశ్నపత్రం ఆవిష్కరణ**

**ఎంఈఓ ఛత్రు నాయక్**

**గరిడేపల్లి,నవంబర్ 21(ప్రజా జ్యోతి):**

మండలంలో విద్యా రంగానికి సంబంధించిన ఓ ముఖ్యమైన కార్యక్రమం ఇవాళ ఘనంగా జరిగింది.చెకుముకి సైన్స్ టాలెంట్ టెస్ట్%-%2025 ప్రశ్నాపత్రాన్ని మండల విద్యాధికారి ఛత్రు నాయక్ అధికారికంగా ఆవిష్కరించారు. సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరిగిన ఈ కార్యక్రమానికి ఉపాధ్యాయులు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, సైన్స్ ఫెయిర్ కమిటీ సభ్యులు, విద్యార్థుల ప్రతినిధులు హాజరయ్యారు.అనంతరం ఎంఈఓ మాట్లాడుతూ చెకుముకి సైన్స్ టాలెంట్ టెస్ట్ విద్యార్థుల్లో శాస్త్రీయ అవగాహన,విశ్లేషణ సామర్థ్యం, ఆవిష్కరణాత్మక ఆలోచన శక్తి పెంపొందించడానికి ఎంతో పెద్ద వేదిక అని పేర్కొన్నారు.ఈ పరీక్షలో పాల్గొనే విద్యార్థులు కేవలం పాఠ్యపుస్తక పరిజ్ఞానంతోనే కాక, శాస్త్రీయ ధృక్పథంతో సమస్యలను అర్థం చేసుకుని పరిష్కరించే నైపుణ్యం సాధిస్తారని ఆయన అన్నారు.ప్రతీ సంవత్సరం చెకుముకి ద్వారా వేలాది మంది విద్యార్థులు తమ ప్రతిభను నిరూపించుకుంటూ రాష్ట్ర స్థాయిలో కూడా మంచి గుర్తింపు తెచ్చుకుంటున్నారని ఎంఈఓ గుర్తుచేశారు.ఈసారి ప్రశ్నాపత్రం విద్యార్థుల సామర్థ్యాన్ని బహుముఖంగా అంచనా వేయడానికి ప్రత్యేక నిపుణుల బృందంతో రూపొందించినట్లు తెలిపారు.ఉపాధ్యాయులు కూడా చెకుముకి పరీక్ష విద్యార్థులకు శాస్త్రీయ ప్రపంచంతో పరిచయం చేసే అద్భుతమైన వేదికగా మారిందని అభిప్రాయపడ్డారు. విద్యార్థులు పరీక్షను



ధైర్యంగా ఎదుర్కోవాలని,రాబోయే భవిష్యత్తులో శాస్త్రవేత్తలుగా వెలుగొందాల్సిన బాధ్యత తమదేనని అన్నారు.ఈ కార్యక్రమంలో వివిధ పాఠశాలల ఫిజికల్ సైన్స్,బయాలజికల్ సైన్స్ ఉపాధ్యాయ బృందం జె.సాయిల్, శోభన,సివి రావు,ప్రభాకర్, జనార్ధన్,జగన్,నగేష్,కవిత సిఆర్పిలు రామకృష్ణ,అశోక్ కుమార్,విద్యార్థిని,విద్యార్థులు పాల్గొన్నారు.

# చివరి గింజ వరకు ప్రజాప్రభుత్వం కొనుగోళ్లు చేస్తుంది:

**నిడమానూరు మార్కెట్ చైర్మన్ అంకతిసత్యం**

**-నారమ్మగూడెంలో ధాన్యం కొనుగోలు ప్రారంభం**

**నిడమానూరు,నవంబర్ 21(ప్రజాజ్యోతి):**

చివరి గింజ వరకు ప్రజా ప్రభుత్వం కొనుగోళ్లు చేస్తుందని నిడమానూరు మార్కెట్ చైర్మన్ అంకతిసత్యం అన్నారు. శుక్రవారం మండలంలోని నారమ్మగూడెం గ్రామంలో ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని నిడమనూరు మార్కెట్ చైర్మన్ అంకతిసత్యం ప్రారంభించారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం కల్పించే మద్దతు ధర పొందాలన్నారు .వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలన్ని దేశంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణ రాష్ట్రంలో మన కాంగ్రెస్ ప్రభుత్వం రైతులు పండించిన ధాన్యపు ప్రతి గింజను కొనుగోలు చేస్తుందని తెలియజేశారు.అదేవిధంగా తెలంగాణ ప్రభుత్వం రైతులకు ఎటువంటి ఇబ్బంది కలుగకూడదని రైతు పండించిన ప్రతి గింజను ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని ఖరీఫ్ పంటను ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందన్నారు.రైతులు ఎలాంటి ఆందోళన చెందవద్దని రైతులు దళారులకు తక్కువ ధరకు అమ్ముకుని నష్టపోకూడదని రైతులు తాలు,పొల్లు లేకుండా దాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకువస్తే ప్రభుత్వ మద్దతు ధర ..ఏ1ధర 2389,బి రకం ధర 2369లు పొందాలని పేర్కొన్నారు.అనంతరం పులి తిరుపతయ్య కు సిఎం రిలీఫ్ ఫండ్ కింద రూ.20వేల చెక్కను





లబ్ధిదారుడికి అందించారు.ఈ కార్యక్రమంలో నిడమానూరు కాంగ్రెస్ పార్టీ నాయకులుకోండా శ్రీనివాస్ రెడ్డి, పిసిసి డెలికేట్ ముంగి శివ మారయ్య,మాజీ సర్పంచ్ కోండా కృష్ణవేణి, సత్యనారాయణ రెడ్డి,మాజీ వైస్ ఎంపిపి బైరెడ్డి వెంకట్ రెడ్డి, బైరెడ్డి సత్యనారాయణరెడ్డి, దుబ్బాక రాంరెడ్డి,వంట్టెదు మట్టారెడ్డి, ఏపిఎం నరసింహ,సిసి ,ఏఈవో,ఐకేపీ సిబ్బంది,గ్రామ సంఘ బంధం కమిటీ అధ్యక్షురాలు వంట్టెదు రూప రవి, సభ్యురాలు పలువురు కాంగ్రెస్ పార్టీనాయకులు, కార్యకర్తలు ,గ్రామప్రజలు,తదితరులు,పాల్గొన్నారు

## వైభవంగా అయ్యప్ప మహా పడిపూజ

అనంతగిరి ,నవంబర్21(ప్రజా జ్యోతి):

స్వామియే..శరణం శరణం అయ్యప్ప శరణం అంటూ అయ్యప్ప స్వామి నామస్మరణతో మండల పరిధిలోని మొగలాయి కోట గ్రామం మారుమ్రోగింది.ఆ గ్రామానికి చెందిన మామిడి వెంకటేశ్వర్లు,రాధా,కన్నె స్వామి మామిడి గోపి,అనూష,ఉపేందర్,తేజాల ఆధ్వర్యంలో స్వగృహంలో అయ్యప్పస్వామి మహాపడి పూజ మహోత్సవం అంగ రంగ వైభవంగా నిర్వహించారు.మల్లికార్జున్ గురుస్వామి,శ్రీనివాస్ గురుస్వామి,రమేష్ గురుస్వామి,నరసింహారావు గురుస్వామి,గురువారెడ్డి గురుస్వామి నేతృత్వంలో జరిగిన పూజా కార్యక్రమంలో అయ్యప్ప స్వాములు భారీ సంఖ్యలో పాల్గొని అయ్యప్ప నామ స్మరణం,భజన పాటలు,భక్తి గీతాలను ఆలపించారు.అయ్యప్ప స్వాములు పాటలు పాడుతూ,నృత్యాలు చేస్తూ అయ్యప్ప స్వామిని కీర్తిస్తూ మహా పడిపూజ కార్యక్రమం నిర్వహించారు.అయ్యప్ప స్వామికి పంచామృతాలతో అభిషేకం నిర్వహించారు.18 పడి మెట్లకు పూజలు చేశారు.అనంతరం, స్వాములకు,భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.



# స్థానిక సంస్థల ఎన్నికల్లో లబ్ధి పొందటానికి కేటీఆర్ పై విమర్శలు

**మోత్కూర్ నవంబర్ 21 (ప్రజా జ్యోతి)**



యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూర్ పంచాయతీ ఎన్నికల్లోలబ్ధి పొందడానికేమల్లి కేటీఆర్ ని పార్ములా-ఈ కారు రెసింగ్ లో అరెస్టుఅంటూకాంగ్రెస్ ప్రభుత్వం డ్రామా ఆడుతున్నదని మార్కెట్ కమిటీ మాజీ చేర్మెన్ కొణతం యాకుబ్ రెడ్డి. మండలపార్టీ అధ్యక్షులు, పొన్నేబోయిన రమేష్ లు అన్నారు. ఎన్నికలురాగానే ఎందుకు గురుకొస్తాయికేసులు. నిజంగాఅవినీతిజరిగితే రెండుసంవత్సరాలనుండి ఎందుకుఅరెస్టు చేయలేదన్నారు. మొన్న జూబ్లీహిల్స్ లో మీరెలా గెలిచినారోమీకే తెలుసుగనుక అలాంటిఆటలుపంచాయతీ ఎన్నికల్లో సాగవుకాబట్టి కేటీఆర్ ను అరెస్టు చేయడంద్వారా రాజకీయంగా లాభంపొందాలన్న ఆలోచనతోచేస్తున్నకుట్ర అన్నారు. కాళేశ్వరంప్రాజెక్టు లో గాని కారురెసింగులోగాని అవినీతిజరగకున్న ఉద్యమ నాయకులను అక్రమంగా అరెస్టులుచేయడం. కాంగిరెసు ప్రభుత్వం తనగొయ్యినితనే తోవ్వుకున్నట్లే అన్నారు. ప్రజపాలనను గాలికొదిలేసి గాలిమాటలు మాట్లాడుతూ పాలనసాగిస్తున్న మీకుప్రజలచేతుల్లో పరభావం తప్పదన్నారు.మోడీ. చంద్రబాబు.రేవంత్ రెడ్డిలు ఒకటై ప్రజాస్వామ్యపద్దతిలో ప్రశ్నించేవారిని అరెస్టుచేసి. ప్రతిఘటించే వారిని ఎన్ కౌంటర్ చేసి దేశాన్ని. రాష్ట్రాలను దోచుకోవాలన్న కుట్రతో పాలనచేస్తున్నారని హెద్దెవాచేశారు. ప్రపంచంలో అతిపెద్దప్రజాస్వామ్యదేశమైన భారతదేశం లో అక్రమఅరెస్టులు బుటకపుఎన్ కౌంటర్ ఆపాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వలను డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కొండా సోంమల్లు గజ్జి మల్లేష్. బయ్యని పిచ్చయ్య. మద్రి అనిల్ కుమార్ పానుగుల్ల విష్ణుమూర్తి. దామోదర్ రెడ్డి ఉన్నారు.

# తల్లిదండ్రులకు అవగాహన లేకపోవడం వల్లే బాల్య వివాహాలు

## డిస్ట్రిక్ట్ మిషన్ కోఆర్డినేటర్ చైతన్య

**గరిడేపల్లి,నవంబర్ 21(ప్రజా జ్యోతి):**

తల్లిదండ్రులకు అవగాహన లేకపోవడం వల్లే బాల్య వివాహాలు జరుగుతున్నాయని (%×జణూ%) డిస్ట్రిక్ట్ మిషన్ కోఆర్డినేటర్



చైతన్య అన్నారు. శుక్రవారం సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండల పరిధిలోని కీతవారిగూడెం,సర్వార%శీ%,కల్మల్ చెర్వు,మద్రికుంట,గడ్డిపల్లి గ్రామాల నందు మహిళా శిశు సంక్షేమ శాఖలోని అంగన్వాడీ సూపర్వైజర్ రేవతి,ధరణి ఆధ్వర్యంలో భేటి బచావో భేటీ పడావో కార్యక్రమంలో భాగంగా బాల్య వివాహాలపై అవగాహనా కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్రంలో బాల్య వివాహాలను పూర్తిగా నిర్మూలించి,సూర్యాపేట జిల్లాని బాల్య వివాహ రహిత జిల్లాగా మార్చడం మనందరి బాధ్యత అన్నారు. బాల్య వివాహాలు ఒక సామాజిక రుగ్మత చిన్న వయసులోనే పెళ్లి చేయడం వల్ల బాలికలు వారి చిన్నతనాన్ని, చదువును కోల్పోతున్నారు. శారీరకంగా,మానసికంగా ఎదుగుదల సరిగ్గా లేకపోవడంతో, తల్లులుగా మారినప్పుడు వారు అనేక ఆరోగ్య సమస్యలను ఎదుర్కొంటున్నారని అన్నారు. ఇది వారి భవిష్యత్తును మాత్రమే కాదు,మొత్తం సమాజ పురోగతిని కూడా అడ్డుకుంటుందని తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం ఈ సమస్యను పరిష్కరించడానికి కఠిన చర్యలు తీసుకుంటోందని, బాల్య వివాహాలను నిషేధిస్తూ చట్టాలు ఉన్నాయని అన్నారు అదేవిధంగా ఐసీపీఎస్,చైల్డ్ హెల్ప్ లైన,పోలీసులు సభ్యులుగా కలిసి ఎప్పటికప్పుడు బాల్య వివాహాలను అడ్డుకుంటున్నారని,మీ చుట్టుపక్క ల ఎక్కడైనా బాల్యవివాహాలు జరుగుతున్నట్లయితే వెంటనే చిల్డ్రన్స్ హెల్ప్ లైన్ నెంబర్ 1098 కీ కాని 100 నెంబర్ కీ కానీ ఫోన్ చేసి సమాచారం ఇవ్వగలరని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా బాలల పరిరక్షణ విభాగం నాగరా జు,సాయి త్రిలోక్,వంశీ,సఖి సెంటర్ శైలజ,హర్షిని,మహిళా సాధికారత కేంద్రం జెండర్ స్పెషలిస్ట్ వినోద్, భవ్య,డాక్టర్లు,అంగన్వాడీ టీచర్లు, ఆశా వర్కర్లు,పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# బాల్యవివాహ నిర్మూలనకై విస్తృత ప్రచార కార్యక్రమాలు

## బాల్య వివాహ రహిత జిల్లాగా మార్చేందుకు కృషి చేయాలి సిడిపిఓ సుబ్బలక్ష్మి

**పెన్ పహాడ్ మండలం నవంబర్ 21(ప్రజా జ్యోతి):**





సూర్యాపేట జిల్లాలో బాల్య వివాహ రహిత జిల్లాగా మార్చేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఐసిడిఎస్ సిడిపిఓ సుబ్బలక్ష్మి, లీగల్ కం ప్రొబెషన్. అధికారి బి.నాగరాజు అన్నారు. శుక్రవారం పెన్ పహాడ్ మండల పరిధిలోని సింగారెడ్డి పాలెం, మహ్మదాపురం, న్యూ బంజారాహిల్స్ తండా, ఎల్లప్పకుంట తండా, నాగులపాటి అన్నారం మరియు గరిడేపల్లి మండలం గడ్డిపల్లి, మద్రికుంట గ్రామాలలో బాల్య వివాహాల నిర్మూలన పై విస్తృత ప్రచారం నిర్వహించి,వారితో ప్రతిజ్ఞ చేయించి చట్టాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బాల్య వివాహ నిరోధక చట్టం 2006 ప్రకారం అమ్మాయికి 18 సంవత్సరాలలోపు వ్యక్తికి 21 సంవత్సరాలు లోపు పెళ్లిలు చేస్తే చట్ట ప్రకారం నేరం అట్టి పెళ్లిళ్లు ప్రోత్సహించిన వారికి లక్ష రూపాయల జరిమానా రెండు సంవత్సరాల జైలు శిక్ష విధించడం జరుగుతుందని తెలిపారు. పిల్లలపై ఎటువంటి దాడులు జరిగిన, బాల్యవివాహాలు కుదురుతున్నాయని ముందస్తు సమాచారం తెలిసిన 1098, 100, చైల్డ్ లైన్ నెంబర్ కు సమాచారం అందించాలని తెలిపారు ఈ కార్యక్రమాలు డిసిపియు యూనిట్ సోషల్ వర్కర్ శ్రీలక్ష్మి, ఐసిడిఎస్ సూపర్వైజర్స్ స్వప్న, అనిఫా, ధరణి, ఎయిడ్ ఎన్జీవో కమ్యూనిటీ సోషల్ మొబిలైజర్ వగ్గు సోమన్న, హబ్ టీమ్ మెంబర్స్ రేవతి, సఖి టీం సభ్యులు శైలజ, చైల్డ్ లైన్ కిరణ్, పంచాయతీ కార్యదర్శులు అఖిల్ , వివిధ గ్రామాల ప్రధానోపాధ్యాయులు అంగన్వాడి కార్యకర్తలు ఆరోగ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఈసీకి మమతా బెనర్జీ లేఖ..

**హైదరాబాద్,**

దేశంలోకి వచ్చే చొరబాటుదారులను కొన్ని రాజకీయ పార్టీలు రక్షించే ప్రయత్నం చేస్తున్నాయని కేంద్ర హెూం మంత్రి అమిత్ షా అన్నారు. పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీని ఉద్దేశించి ఆయన పరోక్షంగా ఈ వ్యాఖ్యలు చేసినట్టు తెలుస్తోంది. ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్)పై మమతా బెనర్జీ సీఈసీ జ్ఞానేశ్వర్‌కు లేఖ రాసిన నేపథ్యంలో అమిత్ షా 'ఎక్స్' వేదికగా ఈ విధంగా స్పందించారు. కొన్ని రాష్ట్రాలు, రాజకీయ పార్టీలు చొరబాటుదారులను రక్షించేందుకు ప్రయత్నిస్తున్నాయని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. చొరబాటుదారులను అడ్డుకోవడం దేశ భద్రతకు ఎంతో కీలకమని ఆయన నొక్కి చెప్పారు. ప్రజాస్వామ్య పరిరక్షణకు చొరబాట్లను నిరోధించాల్సిన అవసరం ఉందని అన్నారు. కానీ, కొన్ని రాజకీయ పార్టీలు చొరబాటుదారులను సమర్థించే ప్రయత్నం చేస్తున్నాయని విమర్శిం చారు. అయితే, ఆయన నేరుగా మమతా బెనర్జీ పేరును ప్రస్తావించలేదు. ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమాన్ని నిలిపివేయాలని విపక్షాల నుంచి డిమాండ్లు వస్తోన్న విషయం తెలిసిందే. ఎస్ఐఆర్‌ను వ్యతిరేకిస్తూ మమతా బెనర్జీ సీఈసీకి లేఖ రాశారు.

# నకిరేకల్ సెయింట్ ఆన్స్ పాఠశాల బస్సుల దహనం ఘటనను ఖండించిన ట్రస్మా

**నల్గొండ,నవంబర్,21(ప్రజా జ్యోతి):**

నకిరేకల్ పట్టణంలోని సెయింట్ ఆన్స్ పాఠశాల వద్ద బుధవారం అర్ధరాత్రి గుర్తు తెలియని వ్యక్తులు రెండు పాఠశాల బస్సులకు నిప్పు పెట్టిన ఘటన తీవ్ర కలకలం రేపింది. ఈ సంఘటన పాఠశాల విద్యార్థులు, తల్లిదండ్రుల్లో ఆందోళనకు కారణమైంది. ఈ ఘటనపై ట్రస్మా నాయకత్వం గురువారం పాఠశాలను సందర్శించి సంఘటన వివరాలు తెలుసుకొని, పాఠశాల నిర్వాహకులకు సంఘీభావం తెలిపింది. విద్యాసంస్థల భద్రతపై ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని ట్రస్మా డిమాండ్ చేసింది. సందర్శనలో జిల్లా అధ్యక్షులు కోడి శ్రీనివాస్, జిల్లా కార్యదర్శి జి.వి. రావు, కోశాధికారి మట్ట చెన్నయ్య గౌడ్, రాష్ట్ర నాయకులు పుచ్చకాయల వెంకటరెడ్డి, నల్లగొండ టౌన్ ప్రెసిడెంట్ ఎండి అజీజ్, తిరుమల్ రెడ్డి, నార్కట్ పల్లి అధ్యక్షులు అశోక్, నకిరేకల్ అధ్యక్షులు శంభు లింగారెడ్డి, ప్రధాన కార్యదర్శి కన్నయ్య గౌడ్, అలాగే నల్లగొండ మరియు నకిరేకల్ ట్రస్మా కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ట్రస్మా నాయకులు మాట్లాడుతూ...పాఠశాలలు, విద్యార్థులపై జరిగే దాడులు అత్యంత అనాగరికం. నిందితులను వెంటనే గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలి. పిల్లల భద్రతకు ప్రభుత్వం సమగ్ర చర్యలు చేపట్టాలి" అని పేర్కొన్నారు. ట్రస్మా ఈ ఘటనను తీవ్రంగా ఖండిస్తూ, విద్యా రంగంలో శాంతి భద్రతలు కాపాడాలని అధికారులను కోరింది.



# పద్మశాలీ ఉద్యోగుల సంఘం ఉమ్మడి జిల్లా నూతన కార్యవర్గం ఎన్నిక

**నల్లగొండ, నవంబర్ 21 (ప్రజా జ్యోతి)**

తెలంగాణ పద్మశాలి ఉద్యోగుల సంఘం నల్లగొండ సూర్యాపేట ఉమ్మడి జిల్లా నూతన కార్యవర్గాన్ని గురువారం రాత్రి స్థానిక జిల్లా కార్యాలయంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులు గా నల్ల శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి గా యేశాల విశ్వ కుమార్, అసోసియేట్ ప్రెసిడెంట్గా చిలుకూరి వెంకటేశం, కోశాధికారిగా పున్న వేణుగోపాల్, ఉపాధ్యక్షులుగా మిర్యాల వేంకటపతి, రాపోలు రవి, ఆనందపు సత్యనారాయణ, బీమనపల్లి దుర్గయ్య, పొట్టబత్తుల జ్యోతి, మిర్యాల సుధాకర్. సహాయక కార్యదర్శి గా వేషాల శ్రీదేవి, కిరణ్, దేవులపల్లి రవి. మ్యారేజ్ బ్యూరో కన్వీనర్గా పెండెం వెంకటేశ్వర్లు, మ్యారేజ్ బ్యూరో కో కన్వీనర్ గా చిలుకూరి గోవర్ధన్ లు ఎన్నికయ్యారు. నూతన కార్యవర్గ సభ్యులకు తెలంగాణ రాష్ట్ర పద్మశాలి ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఈగ వెంకటేశ్వర్లు , రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తిరందాసు యాదగిరి, రాష్ట్ర సంస్థాగత కార్యదర్శి తిరందాసు యాదగిరేందర్, రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ గంజి వెంకట శ్రీనివాస్ పొట్టబత్తుల శ్రీనివాస్ మరియు పద్మశాలి ఉద్యోగులు తదితరులు అభినందించి కలిపిఅభినందించి శుభాకాంక్షలు తెలిపారు మార్కండేయ స్వామి వారి ఆశీస్సులతో ఈ



గంజి నారాయణ, యేశాల శివ, గంజి వెంకన్న, గోషిక శివ కుమార్, గంజి ధనుంజయ, చేరిపల్లి శ్రీనివాస్. ప్రచార కార్యదర్శి గా గంజి నవీన్ కుమార్, ఆర్గనైజేషన్ సెక్రెటరీగా తిరందాసు సంతోష్ కుమార్ , దొంత దామోదర్, గంజి ఉపేందర్, పగిడిమర్రి శివ కుమార్, దునుక జగదీశ్వర్, జెల్ల ఉమ. కార్యవర్గ సభ్యులుగా జల్ద శ్రీనివాస్, కొంగరి పాండు, ఏలే శ్రీనివాస్, సామల సురేంద్ర బాబు, కోడి నరసింహ స్వామి, గుర్రం శ్రీనివాస్ , ముగ్గ రవి సంఘ అభివృద్ధి కి పద్మశాలీల అభివృద్ధికి సహాయ సహకారాలు అందించాలని సేవా కార్యక్రమాలు ఇంకా విస్తృతముగా చెయ్యాలి అని, అన్ని శాఖలలో విధులు నిర్వహించే పద్మశాలీ ఉద్యోగులు అందరూ కూడా ఇలాంటి కార్యక్రమాలకు చేయూత అందించాలి అని, మన సంఘము ద్వారా నిర్వహించే వివాహ పరిచయ వేదికను అందరూ వినియోగించుకోవాలి అని కోరారు.

# తిరుమల శ్రీవారిని దర్శించుకున్న రాష్ట్రపతి ద్రౌపది ముర్ము

## ఆలయ సంప్రదాయాల ప్రకారం రాష్ట్రపతికి ఘన స్వాగతం

## పలికిన టీటీడీ

## వేదపండితుల ఆశీర్వచనం స్వీకరించిన రాష్ట్రపతి

## హైదరాబాద్, పుట్టపర్తి కార్యక్రమాలలో పాల్గొననున్న ద్రౌపది ముర్ము

**హైదరాబాద్,**

రాష్ట్రపతి ద్రౌపది ముర్ము తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామిని దర్శించుకున్నారు. ఈరోజు ఉదయం పద్మావతి అతిథి గృహం నుంచి బయలుదేరిన ఆమె, తిరుమల సంప్రదాయం ప్రకారం తొలుత శ్రీ భూ వరాహస్వామి ఆలయాన్ని సందర్శించారు. అనంతరం మహాద్వారం వద్దకు చేరుకున్న రాష్ట్రపతికి టీటీడీ ఛైర్మన్ బీఆర్ నాయుడు, ఈవో అనిల్ కుమార్ సింఘాల్, ఇతర అధికారులు ఘనంగా స్వాగతం పలికారు.ఆలయ అర్చకులు శాస్త్రోక్తంగా స్వాగతం పలికారు. ధ్వజస్తంభానికి నమస్కరించుకున్న అనంతరం రాష్ట్రపతి గర్భాల యంలోకి ప్రవేశించి శ్రీవారి మూలవిరాట్టును దర్శించుకున్నారు. ఆమె వెంట రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి ఉన్నారు. దర్శనా నంతరం రంగనాయకుల మండపంలో వేదపండితులు రాష్ట్రపతికి వేదాశీర్వ చనం అందించారు. టీటీడీ ఛైర్మన్, ఈవో కలిసి శ్రీవారి చిత్రపటం, తీర్థప్రసా దాలు, 2026 టీటీడీ క్యాలెండర్, డైరీలను అందజేశారు. గురువారమే చేరుకున్న రాష్ట్రపతి, మొదట తిరుచానూరులోని శ్రీ పద్మావతి అమ్మవారిని దర్శించుకున్నారు. సాయంత్రం తిరుమలకు చేరుకున్న ఆమెకు రాష్ట్ర హెూం మంత్రి వంగలపూడి అనిత, టీటీడీ అధికారులు స్వాగతం పలికారు. తిరుమల పర్యటన ముగించుకుని రాష్ట్రపతి హైదరాబాద్ బయలుదేరి వెళ్లారు. సికింద్రా బాద్లోని రాష్ట్రపతి నిలయంలో భారతీయ కళా మహెూత్సవ్ 2025ను ఆమె ప్రారంభించనున్నారు. రేపు శ్రీ సత్యసాయి జిల్లా పుట్టపర్తిలో జరగనున్న శ్రీ సత్యసాయి బాబా శత జయంత్యుత్సవాలలో ఆమె పాల్గొంటారు.



# మిషన్ త్రిబుల్ ఆర్ పై విద్యార్థులకు పోలీస్ కళా బృందం చే అవగాహన





**మిర్యాలగూడ, నవంబర్ 21,( ప్రజాజ్యోతి ):**

మిర్యాలగూడ మండలం అవంతిపురం లోని గిరిజన గురుకులంలో శుక్రవారం డి టి ఆర్ బి నల్గొండ, రూరల్ పోలీసుల వారి ఆధ్వర్యంలో మిషన్ త్రిబుల్ ఆర్ పై పోలీస్ కళాబృందం చే విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. రోడ్డుపై వెళ్తున్నప్పుడు తీసుకోవలసిన జాగ్రత్తలు, నియమ, నిబంధనలు, సైబర్ నేరాల బారిన పడకుండా చేపట్టాల్సిన అప్రమత్తత, సోషల్ మీడియాలో వ్యవహరించాల్సిన తీరు, గంజాయి మాదగద్రవ్యాలపై అవగాహన కల్పించారు. ఇటీవల కాలంలో అనేక మంది అకస్మాత్తుగా గుండెపోటు కు గురవుతున్నారని, మన సమీపంలో అలా ఎవరికైనా జరిగినప్పుడు సిపిఆర్ చేస్తే బ్రతికే ఛాన్స్ కొంతవరకు ఉందని తెలిపారు. సిపిఆర్ చేసే విధానాన్ని విద్యార్థులకు చేసి చూపించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన డిఎస్పి రాజశేఖర్ రాజు మాట్లాడుతూ విద్యార్థులు ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలను వినియోగించుకొని ఉన్నత లక్ష్యాలతో ముందుకు సాగాలన్నారు. ఆధునిక పోకడలతో గంజాయి, తదితర మాదకద్రవ్యాలకు అలవాటు పడి జీవితాన్ని నాశనం చేసుకోవద్దని కోరారు. కార్యక్రమంలో రూరల్ సీఐ పి.ఎన్.డి ప్రసాద్, ఎస్సై ఎం లక్ష్మయ్య, త్రిబుల్ ఆర్ ఇంచార్జ్ సత్యనారాయణ, డాక్టర్ షేక్ మోయిద్, గురుకుల ఉపాధ్యాయ స్థానికులు పాల్గొన్నారు.

# సీఎం రేవంత్ రెడ్డికి నన్ను అరెస్ట్ చేసే ధైర్యం లేదు

**హైదరాబాద్,**

సీఎం రేవంత్ రెడ్డికి తనను అరెస్ట్ చేసే ధైర్యం లేదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సవాల్ విసిరారు. ఇవాళ తెలంగాణ భవన్లో మీడియాతో మాట్లాడిన ఆయన, ప్రభుత్వంపై, కాంగ్రెస్ నేతలపై కీలక వ్యాఖ్యలు చేశారు. “ఈ-కార్ రేసు కేసులో ఏమీ లేదని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కూడా తెలుసు. నేను ఏ తప్పూ చేయలేదు. అందుకే లై డిటెక్టర్ టెస్టుకైనా సిద్ధంగా ఉన్నా” అని కేటీఆర్ స్పష్టం చేశారు.పార్టీ మారిన ఎమ్మెల్యేల వ్యవహారంపై కేటీఆర్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. కడియం శ్రీహరిని కాపాడేందుకే దానం నాగేందర్తో రాజీనామా చేయించే ప్రయత్నం చేస్తున్నారని ఆయన ఆరోపిం చారు. ఒకవేళ స్పీకర్ పార్టీ మారిన ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేస్తే ప్రభుత్వం పరువు పోతుందని, ఆ ముప్పు నుంచి తప్పించుకోవడానికే కాంగ్రెస్ ఈ రాజీనామా డ్రామాకు తెరలేపిందని విమర్శించారు.